WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguiyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 117 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, వసతులపై స్పీకర్, మండలి ఛైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం
- సభ్యులు కోరిన సమాచారం త్వరగా అందించాలని స్పీకర్ ఆదేశం - భద్రతా ఏర్పాట్లపై ఆరా
- సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు



హైదరాబాద్

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా,



## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'
- 'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

## ఇక సిరిసిల్ల, సిద్ధిపేటలపై దండయాత్రే

- సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- వచ్చేసారి కూడా తెలంగాణలో ఇందిరమ్మ పాలన వస్తుంది.
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే
- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్
- ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారు
- తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం



హైదరాబాద్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి



## ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



## అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

## ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్



- తెలంగాణకు భారీ డేటా సెంటర్.. రూ.70 వేల కోట్ల పెట్టుబడి!
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు
- తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకం
- తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి
- టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి

హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడితో.. 1 గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని.. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో.. తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం




## కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

- ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు
- కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది
- కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం

సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు. మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి



## మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

# భూ భారతి పేరుతో భూముల హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతర పోరాటం చేస్తాం**
**బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్**

బాలానగర్, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :

భూ భారతి పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులకు చెందిన భూములను సెక్షన్ 22ఏ పరిధిలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన 'ఛలో ఇందిరాపార్క్--మహా దీక్ష' కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ పాల్గొన్నారు. ప్రజల భూముల హక్కులను పరిరక్షించడంతో పాటు రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు బీజేపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆయన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన భూములపై హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కాంచి మహేందర్ పేర్కొన్నారు. పేదలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాల భూ హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సక్రమంగా ఏ ఒక్కటి నెరవేర్చలేదు**
**ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు**
**ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధం**
**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మూసాపేట్ డివిజన్‌లో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం నుండి జనతా నగర్ చిత్తారమ్మ గుడి వరకు నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై, నిరసనలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను నేడు ఆ పార్టీ పూర్తిగా వంచించిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందని, మహాలక్ష్మి, చేయూత వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇళ్ల వంటి హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో మంత్రి పొంగులేటి అవకతవకలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు. సొంత నియోజకవర్గానికి కాకుండా ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించినట్లు ఆధారాలతో సహా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి, లేనిపక్షంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుంది అని ఆయన హెచ్చరించారు. ఈ అసమర్థ ప్రభుత్వం నివాస గృహాలను 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను పీడిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "చలో హైదరాబాద్" నిరసన కార్యక్రమం విజయవంతం.







**ఈరోజు నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో టీఎన్జీఓ యూనియన్ ఆధ్వర్యంలో "చలో హైదరాబాద్" నిరసన కార్యక్రమం విజయవంతం.పి ఆర్ సి మరియు మెరుగైన ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్**

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 5: హైదరాబాద్ జిల్లా

కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ అన్న, యూనిట్ ప్రెసిడెంట్ కోలా వాసు మరియు సెక్రటరీ సయ్యద్ గౌసుద్దీన్ జాఫ్రీ తదితర ప్రముఖ యూనియన్ నాయకులు ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ఈ నిరసనలో పాల్గొన్న వారిలో టి. రాజ్ కుమార్, నరేందర్ మరియు శ్రీధర్ నాయుడు ముఖ్యులు. మినిస్టీరియల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ బృందాలు మరియు నాలుగో తరగతి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఏకమై తమ బలాన్ని చాటారు. మెరుగైన ఫిట్‌మెంట్‌తో కూడిన 2వ పీఆర్సీ అమలు మరియు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏ లను తక్షణమే విడుదల చేయాలనేది మా ప్రధాన డిమాండ్లు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్ ను పునరుద్ధరించాలని మరియు ఎన్ఈహెచ్ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలని నిరసనకారులు ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. నెలకు కనీసం 2,000 కోట్లు విడుదల చేస్తూ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులను వెంటనే చెల్లించాలని కూడా మేము డిమాండ్ చేసాము.ఈ ఘన విజయం మా అచంచలమైన ఐక్యతను మరియు మా న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలనే మా దృఢ సంకల్పాన్ని నిరూపిస్తుంది.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: గడ్డమీది బాలరాజు**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :



జగద్గిరిగుట్టలోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక చేతుల మీదుగా బాలరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం తనకు ఎంతో గర్వకారణమని, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతంలో తక్కువ ఫీజులతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తి నిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన ప్రైవేటు విద్య సామాన్య కుటుంబాలకు భారంగా మారుతున్న తరుణంలో, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల స్థోమతకు అనుగుణంగా తక్కువ ఫీజులతో విద్యను అందించేందుకు తమ పాఠశాల ద్వారా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నందుకు లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని భావిస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడంతో పాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి కృషి చేస్తానని బాలరాజు స్పష్టం చేశారు. తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యేలా చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బు ల్లాపూర్ ట్రపసా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు బాలరాజును అభినందించారు

## ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా వారిలోని సృజనాత్మకత, సమాజ నిర్మాణానికి బాటలు వేస్తారు



**బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ లో గురువులకు సన్మానం, విద్యార్థులకు అవగాహన**

బాలానగర్, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బాలానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేశ్ ఆదేశాల మేరకు బాలానగర్ లా అండ్ ఆర్డర్ సీఐ జి. ప్రశాంత్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ "విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి. 'ఒక ఉపాధ్యాయుడు వందలాది మంది భవిష్యత్తును తీర్చిదిద్దగలడు' అన్న సూక్తిని నిజం చేస్తూ, రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న గురువులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖిలో ఇరువురు సీఐలు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ చేయకపోవడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై మార్గదర్శనం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణ, అవగాహనలో భాగంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా '100 / 1930' సాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు ఆసక్తికరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేతా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని (హెచ్ఎం) అరుణ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం సెంటర్లో ఘనంగా "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు



తెలుగు జ్యోతి న్యూస్ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కృష్ణాపురం యువత శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాపురం పెద్దలు మాట్లాడుతూ ఆ రోజుల్లో బుల్లి కృష్ణుడి ఆగడాలనుంచితప్పించుకోవడానికి చాలా మంది తమపాలు, పెరుగు ఉట్టిలో పెట్టిఅందకుండాపైనకట్టేవాళ్లు. అయితే కృష్ణుడు చాలాచిలిపిగాతనస్నేహితులను ఒంగోబెట్టివాళ్లపైకి ఎక్కిఉట్టిలోనిపాలు, పెరుగునుదొంగతనం చేసి తినేవాడు. ఆనాటి కృష్ణుడిగురించి పలువురికి చాటిచెప్పేందుకు,ముఖ్యంగా ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరిగురించితెలియజేసేందుకు కృష్ణుడిజన్మదినమైన రోజు ఉట్లు ఏర్పాటు చేసివాటిని పగలకొట్టి సంతోషిస్తుంటారు.అందుకనే శ్రీకృష్ణుడి చిలిపి చేష్టాలు గుర్తుకువచ్చేలా.. కృష్ణుడి అల్లరిని ఈ తరం వారికితెలియజేసేలా కృష్ణుని జన్మదినం రోజుఉట్లు పగలగొట్టి సంతోషిస్తుంటారు. అని చెప్పారు. అలాగేఎవరు అయితే ఉట్టిని విజయవంతంగా కొడతారో (పగలగొడతారో) వారికి ప్రత్యేక బహుమతులు, నగదు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో కృష్ణాపురం గ్రామ ప్రజలు , యువత పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలు మరువలేనివి

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో బండి రమేష్**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గం, భరత్ నగర్‌లోని గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ చైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ రాష్ట్ర స్థాయి షూటింగ్ లో "రెండు" సిల్వర్ మెడల్స్








**హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ....**
**అమ్మాజీ గురి అదుర్స్.....!**
**ప్రజలు, పోలీస్ అధికారులు హర్షం...**
తెలుగు జ్యోతి న్యూస్ ఆమదలవలస నియోజకవర్గం:

ఏపీ పోలీస్ డ్యూటీ స్టేట్ మీట్ షూటింగ్ విభాగం లో ఒక సిల్వర్ మెడల్ , ఫస్ట్ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ రాష్ట్ర స్థాయి షూటింగ్ లో 2సిల్వర్ మెడల్స్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ ఖచ్చితమైన గురి... కఠోర సాధన... రాష్ట్ర స్థాయిలో మెరిసిన మహిళా పోలీస్! శ్రీకాకుళం జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న తమ్మినేని అమ్మాజీ పోలీస్ క్రీడా రంగంలో తన ప్రతిభను చాటుకున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏపీ పోలీస్ మీట్ షూటింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటారు.విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూనే షూటింగ్ క్రీడపై ఆసక్తితో నిరంతరం సాధన చేసిన అమ్మాజీ, పోటీల్లో అత్యంత ఏకాగ్రతతో, ఖచ్చితమైన గురి తో అద్భుత ప్రదర్శన కనబరిచారు. తన ప్రతిభతో మూడు సిల్వర్ మెడల్ ను కైవసం చేసుకుని శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు.గతం లో కూడా సుమారు 8 మెడల్స్ రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో షూటింగ్ లో గోల్డ్ మరియు సిల్వర్ ,మెడల్స్ సాధించిన ఘనత అమ్మాజీకే సొంతం.అమ్మాజీ గురి కి అభినందనల వెల్లువ షూటింగ్ లో 3 సిల్వర్ మెడల్స్ సాధించిన తమ్మినేని అమ్మాజీ ని పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ పతకం సాధించడం అభినందనీయమ ని ప్రశంసించారు.

**"గురి ఖచ్చితం... లక్ష్యం విజయం... అమ్మాజీ సాధించిన ఘనత!"**

మహిళా పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు. అమ్మాజీతో పాటు మరి కొంతమంది పోలీస్ క్రీడా కారులు వేరు వేరు విభాగాల్లో తమ తమ ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించి మన విశాఖ పట్టణం రేంజ్ కి ,మన జిల్లాకి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు ప్రజలు, పోలీస్ అధికారులు హర్షం వెళ్తపరచారు.

## జనసేన పార్టీ నాయకులు పాత్రుని పాపారావు కి సన్మానం కార్యక్రమం చేసిన "జనసేన నాయకులు "

**జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి" కోరుకొండ మల్లేశ్వరరావు "(కెఎంఆర్)**
తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :







శ్రీకాకుళం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు గా నియమితులైన ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాత్రుని పాపారావు మాస్టర్ ఈరోజు ప్రమాణస్వీకారం చేసిన శుభసందర్భంగా ఆయనను జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు(కేఎంఆర్ ) జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, పైడి మురళీమోహన్ (సరుబుజ్జిలి మండల అధ్యక్షులు), మురపాక రాజశేఖర్ (శ్రీకాకుళం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు), కాకర్ల బాబాజీ ఎచ్చెర్ల యువ నాయకులు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అరసవలి శ్రీ సూర్యనారాయణ స్వామి సన్నిధిలో అతనికి శుభాభినందనలు తెలియజేసి, సన్మానం చేయడం జరిగింది మరియు జనసేన పార్టీ కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ పవిత్రమైన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ స్వామివారి సేవలో మరింతగా భాగస్వాములు కావాలని మీ పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని ఆకాంక్షిస్తూ

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గడ్డమీది బాలరాజు




**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**
తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 5:

జగద్గిరిగుట్టలోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక చేతుల మీదుగా బాలరాజు పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం తనకు ఎంతో గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించే ప్రాంతంలో ప్రైవేటు పాఠశాలను నెలకొల్పి, తక్కువ ఫీజులతో విద్యను అందించడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు విద్య సామాన్యులకు భారంగా మారుతున్న నేపథ్యంలో, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక స్థోమతకు అనుగుణంగా ఫీజులను నిర్ణయిస్తూ విద్యను అందిస్తున్నామని బాలరాజు పేర్కొన్నారు. విద్యా రంగంలో సేవలతో పాటు తాను నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింతగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేసేందుకు కృషి చేస్తానని బాలరాజు స్పష్టం చేశారు. తనకు జిల్లా స్థాయి పురస్కారం దక్కడానికి ప్రోత్సాహం, సహకారం అందించిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గురువులకు గౌరవం.. విద్యార్థులకు భద్రతా పాఠం!

**పటాన్చెరు జడ్.పి**
**హెచ్ఎస్లో పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం**
పటాన్చెరు, సెప్టెంబర్ 5: తెలుగుం జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్






చేతిలో లాఠీతో కనిపించే పోలీసులు.. అదే చేతులతో గురువులను సన్మానించారు. తరగతి గదుల్లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులతో ముచ్చటించిన పోలీసులు.. ఆ తర్వాత విద్యార్థులకు జీవితంలో ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పటాన్చెరు జడ్.పి హెచ్ఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమం ఇలా ప్రత్యేకంగా నిలిచింది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పటాన్చెరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఎం. రవీందర్, సీఐ, ఎస్ఐ (పరిపాలన) ఎం. మహేశ్వర్రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరమణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గురువులకు ఘన సన్మానంవిద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను పోలీసులు ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు నేర్పుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

**పాఠాలతో పాటు భద్రతా పాఠాలు**

అనంతరం విద్యార్థులతో పోలీసులు ముఖాముఖిగా మాట్లాడారు. పుస్తకాల్లో లేని కొన్ని ముఖ్యమైన జీవిత పాఠాలను వారికి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం నుంచి రోడ్డు భద్రత, సామాజిక మాధ్యమాల వినియోగం వరకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు పోలీసులు ఇచ్చిన ముఖ్య సూచనలు ఇవే..మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రోడ్డు నిబంధనలు పాటించాలి. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో జాగ్రత్త. అపరిచితులను నమ్మకుండా వ్యక్తిగత వివరాలు, రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రతకు ప్రాధాన్యం వేధింపులు, బెదిరింపులు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పాలని తెలిపారు.చిన్నారుల రక్షణ అందరి బాధ్యత పిల్లలకు సంబంధించిన అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు."ఎలాంటి బెదిరింపులు, వేధింపులు ఎదురైనా భయపడొద్దు. వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలి. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయాలి" అని పోలీసులు విద్యార్థులకు ధైర్యం చెప్పారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని కేవలం శుభాకాంక్షల కార్యక్రమంగా కాకుండా.. గురువులకు గౌరవం, విద్యార్థులకు భద్రతా అవగాహన అనే రెండు లక్ష్యాలతో నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా కార్యక్రమం సాగింది.

# లాఠీ పట్టిన చేతులతో గురువులకు గౌరవం..

**విద్యార్థుల మధ్య ఖాకీ మరో రూపం. భయానికి బదులు భరోసా..**
అమీన్ పూర్ , సెప్టెంబర్ 5: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్





పోలీసులంటే కఠినత్వం.. నిబంధనలంటే హెచ్చరిక.. తప్పు చేస్తే చర్యలు. సాధారణంగా కనిపించే ఈ దృశ్యానికి భిన్నంగా.. బీరంగూడ పాఠశాలలో శుక్రవారం ఖాకీకి మరో రూపం కనిపించింది. నేరాలను అరికట్టే చేతులే.. సమాజానికి దిశానిర్దేశం చేసే గురువులకు గౌరవంగా వంగాయి.
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీన్ పూర్ పోలీసులు బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం ఇందుకు వేదికైంది. 907 మంది విద్యార్థుల సమక్షంలో 33 మంది ఉపాధ్యాయులను అమీన్ పూర్ పోలీస్ అధికారి ఎం. ప్రవీణ్ రెడ్డి, సీఐ ఘనంగా సత్కరించారు.గురువు ఒక విద్యార్థికి కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదని.. అతని ఆలోచనలకు ఆకారం ఇచ్చే వ్యక్తి అని పోలీసులు పేర్కొన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.

**పిల్లల చేతిలో పుస్తకం ఉండాలి.. మత్తు పదార్థం కాదు**

సన్మానం అనంతరం విద్యార్థులతో పోలీసులు నేరుగా మమేకమయ్యారు. పుస్తకాలు, చదువులు, భవిష్యత్తు లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వయసులో మత్తు పదార్థాలు, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం జీవితాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలను విచక్షణ లేకుండా ఉపయోగించవద్దని, తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

**వేగం కాదు.. ప్రాణం ముఖ్యం**

వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. కొన్ని క్షణాల తొందర కోసం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, రహదారిపై ప్రతి అడుగులోనూ బాధ్యతతో వ్యవహరించాలని హితవు పలికారు. అయితే విద్యార్థులకు పోలీసులు చెప్పిన ఒక మాట కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది.

**"తప్పు చేసినవారిని దూరం చేయడం కాదు.. మార్చేందుకు ప్రయత్నించాలి."**


చెడుదారిలోకి వెళ్లిన పిల్లలను సమాజం వెలివేయకుండా.. వారి వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకుని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి వారిని తిరిగి సరైన మార్గంలోకి తీసుకురావాలని సూచించారు.

**"ఏ కష్టం వచ్చినా.. మేమున్నాం"**

బెదిరింపులు, వేధింపులు లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలని పోలీసులు సూచించారు. అవసరమైన సమయంలో 112 అత్యవసర సేవలకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఒక సందేశం స్పష్టమైంది. పోలీసులు కేవలం తప్పు చేసిన తర్వాత రంగంలోకి వచ్చే వారు కాదు.. తప్పు జరగకుండా ముందే పిల్లలకు దారి చూపించే బాధ్యత కూడా తమదేనని చాటిచెప్పారు.
ఒకవైపు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులు.. మరోవైపు వారి భద్రతకు అండగా నిలిచే పోలీసులు. బీరంగూడ పాఠశాలలో కలిసిన ఈ రెండు శక్తులు.. విద్యార్థులకు భయాన్ని కాదు, బాధ్యతను.. హెచ్చరికను కాదు, భరోసాను అందించాయి.

**గురువులకు గౌరవం..**
**విద్యార్థులకు భరోసా..**
**సమాజానికి బాధ్యత --- ఇదే బీరంగూడలో ఉపాధ్యాయ దినోత్సవానికి కనిపించిన కొత్త అర్థం.**

# ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.





సైదాపూర్ పాఠశాలలో రాధికా రామ గౌడ్ సర్పంచ్ ఆధ్వర్యంలో

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 5 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలం , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా నేడు సైదాపూర్ గ్రామ( యు పి ఎస్) సైదాపూర్ పాఠశాలలో శ్రీమతి రాధిక రామా గౌడ్ సర్పంచ్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,సర్పంచి చింతకుంట రాధిక రామా గౌడ్ మరియు గ్రామ పెద్దలు, ఏ ఏ పీసీ చైర్మన్ సంగీత ఈశ్వరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, పి లక్ష్మణ్ ఉపాధ్యాయులు పుష్పరాగం, రాములు, హరి సింగ్, బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చింతకుంట రాధిక రామా గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినిలు, గురువులు చెప్పిన వాటిని శ్రద్ధగా చదివి క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని తెలియజేశారు. గురువులు చూపిన మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులే అన్నారు. కాబట్టి విద్యను నేర్పిన గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను, గౌరవించడం చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల దిశా దశ మార్చేది గురువులే అని కొనియాడారు. నేటి విద్యార్థులను రేపటి భావితరాలకు మార్గదర్శకులుగా తీర్చిదిద్దేది గురువులే అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భావి పౌరులుగా తయారవుతారు అన్నారు. కాబట్టి ఉపాధ్యాయులు చెప్పిన వాటిని శ్రద్ధతో విని క్రమశిక్షణతో చదివి ఉన్నత అవకాశాలకు చేరుకోవాలన్నారు.

# ఘనంగా ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్ జన్మదిన వేడుకలు.



తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. గోప్లారం డీ .ప్రేమానందం.



తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 5 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ ,హెచ్ శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత రెడ్డి, ముని దేవుని పల్లి సర్పంచ్ కృష్ణ, శేఖర్ ను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
డీ ,ప్రేమానందం, తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక ,సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, హెచ్ శేఖర్ కొండాపూర్ మండలం, ప్రజా జ్యోతి రిపోర్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు ఫోన్ లో తెలియజేశారు, మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జన్మదిన వేడుకలు జరుపుకునే విధంగా భగవంతుడు మిమ్మల్ని దీవించాలని, ఆశీర్వదించాలని, కోరుకుంటున్నాను అన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న మీరు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, వారధిగా ఉంటూ ప్రజా సమస్యల్ని నిత్యం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. మిమ్మల్ని భగవంతుడు దీవించి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే ఎర్రోళ్ల రవి,( బి ఆర్ ఎస్) నాయకులు శేఖర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను అభినందించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, శేఖర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో తోటి రిపోర్టర్లు, జర్నలిస్టులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని శేఖర్ కు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత రెడ్డి కి, ముని దేవునిపల్లి సర్పంచ్ కృష్ణ కు, నాయకులు ఎర్రోళ్ల రవి కి తోటి జర్నలిస్టులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ఉదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

**జర్నలిస్ట్ శేఖర్ తెలుగు జ్యోతి సంగారెడ్డి జిల్లా రిపోర్టర్ తో మాట్లాడుతూ,**

నన్ను ప్రత్యక్షంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారికి, పరోక్షంగా మొబైల్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 5





ఉపాధ్యాయుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో పాటు భావోద్వేగంగా సాగాయి.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం నిలిచింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లోకి వెళ్లి, వివిధ అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో, చక్కగా వివరించారు. వారు పాఠాలను చాలా చక్కగా, అర్థమయ్యే విధంగా బోధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు.ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువుగా ఉండటం వెనుక ఉన్న బాధ్యత, సహనం, కృషిని విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని కలిగించింది.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గల ప్రేమ, గౌరవం మరియు కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మేడమ్ మరియు పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ గారు ఆశీర్వాదాలను తీసుకున్నారు. తమకు అండగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించినందుకు ప్రిన్సిపాల్ మేడమ్ మరియు కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ గారుకు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ,**

"ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి కాదు... ఒక విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ఒక మంచి ఉపాధ్యాయుడు అందించే జ్ఞానం, విలువలు మరియు ప్రోత్సాహం విద్యార్థి జీవితాన్ని జీవితాంతం ప్రభావితం చేస్తాయి. ఈరోజు మీరు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి వారి బాధ్యతను అర్థం చేసుకోవడం మీకు ఒక గొప్ప అనుభవం. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా, మీకు జ్ఞానాన్ని అందించిన గురువులను ఎప్పటికీ గౌరవించాలి" అని అన్నారు. "ప్రతి విద్యార్థిలో ఒక మంచి భవిష్యత్తు దాగి ఉంది. ఆ భవిష్యత్తును వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులది. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను నేర్చుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడు" అని ఆయన పేర్కొన్నారు.వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆనందం మరియు గురువుల పట్ల వారి ప్రేమాభిమానాలతో నిండిపోయింది. గురువు--శిష్యుల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి.

## ఆచరణ సాధ్యం కాని హామీలతో యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్





**వచ్చే ఎన్నికల్లో యువతే తగిన బుద్ధి చెబుతుంది: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5:

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న వారం రోజుల నిరసనల్లో భాగంగా నాలుగో రోజు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి వంటి హామీల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఆందోళనలకు దిగుతుంటే ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అరెస్టులు చేయడం దమనకాండకు నిదర్శనమని ఆరోపించారు.'420 హామీలు, ఆరు గ్యారెంటీల'పై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ నేతలు మాట్లాడటం రాష్ట్ర రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ అనేకసార్లు పదవులను తృణప్రాయంగా వదిలేశారని గుర్తుచేశారు.కుత్బుల్లాపూర్‌లో కొందరు అర్హత లేకున్నా కొబ్బరికాయలు కొడుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాజకీయాల్లో ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కాలంతో పోటీ పడుతున్న నేటితరం యువత కాంగ్రెస్ మాయమాటలను మరోసారి నమ్మే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో ఒకసారి మోసపోయిన యువత.. మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేదని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్‌కు యువత తగిన సమాధానం చెబుతుందని హెచ్చరించారు.జెన్-జీ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, యువకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నాగులవంచలో వేడుకగా నందిని - సైదేశ్వరరావుల పరిణయ మహోత్సవం...



**తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు...**

చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;

నాగులవంచ గ్రామానికి చెందిన బైరు వెంకటేశ్వర్లు -- నాగమణి దంపతుల కుమార్తె నందినికి, సైదేశ్వరరావుతో వివాహ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు,ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, ప్రస్తుత దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతిరావు. వార్డు మెంబర్ కాసాని బాలకుమార్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య -- పద్మ దంపతులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల వెంకన్న, బైరు వెంకటేశ్వర్లు, అలాగే టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏటుకూరి రవికుమార్, మంద స్వామి.శిలివేరు సైదులు, మంద నాగేశ్వరరావు, తన్నీరు ప్రసాద్, నాగేశ్వరరావు, అనగాని వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికీ బైరు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, నూతన దంపతులకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ వేడుకను వైభవంగా నిర్వహించారు.

## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, అధిక స్క్రీన్ టైమ్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పిల్లలను కేవలం చదువులోనే కాకుండా వారి ప్రవర్తన, రోజువారీ జీవితం, ఆసక్తులు, అలవాట్ల పరంగా కూడా గమనించాలని చెప్పారు. క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లల భవిష్యత్తు, విద్యా విధానం, డ్రగ్స్, స్క్రీన్ టైమ్ వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను శనివారం విడుదల చేశారు. "ఉపాధ్యాయులు పుస్తకాలు, సిలబస్‌కే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లో భాగం కావాలి. పిల్లల్లో సహజంగా ఉండే ఆసక్తి, తెలుసుకోవాలనే కుతూహలాన్ని గుర్తించి దాన్ని సరైన దిశలో మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పిల్లల బాల్యాన్ని కోల్పోకుండా చూడటం ఉపాధ్యాయులు చేయగలిగే అతిపెద్ద సేవ.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# ఎమ్మెల్యే కూన.. దిగజారుడు రాజకీయాలు మానుకో....

స్థాయి మరచిపోయి.. నోటి దూలతోమాట్లాడుతున్నావ్....
నీపై కుక్కను నిలబెట్టి.. గెలిపిస్తాం....
అహంకారపూరిత మాటలు మానుకోవాలి...
ధర్మాన కుటుంబ జోలికి వస్తే గుడ్డలూడదీసి తరిమికొడతాం
మంత్రి పదవి రాలేదనే ప్రెస్టేషన్లో నోరు జారుతున్నావ్....
ఎమ్మెల్యే కూన పై విరుచుకుపడ్డ నరసన్నపేట వైసీపీ నాయకులు...

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట :

ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని.. నోటి దూల తగ్గించుకుంటే మంచిదని నరసన్నపేట వైయస్సార్ సిపి నాయకులు హితవు పలికారు. శనివారం నరసన్నపేట పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఇటీవల జడ్పీలో అనుచితంగా మాట్లాడిన ఎమ్మెల్యే కూన రవికుమార్ పై మాటలతో విరుచుకుపడ్డారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి జడ్పీ సమావేశంలో పోలాకి జడ్పిటిసి యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పై మరియు ధర్మాన కుటుంబం పై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గురువెళ్ళి వెంకటి రమణి, నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, మండల బూత్ కమిటి అధ్యక్షులు చింతాడ ఉమామహేశ్వరరావు,మండల బూత్ కమిటి అధ్యక్షులు బొబ్బాది ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ.. జడ్పీలో కూటమి ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కూన శతవిధాల ప్రయత్నించారని చెప్పుకొచ్చారు. మంత్రి పదవి రాలేదనే ప్రెస్టేషన్లో ఏవేవో మాటలు మాట్లాడుతున్నారని , ఆ నోటి దూల మాటలు ఆయన స్థాయిని మరింత దిగజార్చే విధంగా ఉన్నాయన్నారు. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఎంతో గౌరవంతో మాట్లాడుతుంటే.. ఎమ్మెల్యే కూన రవికుమార్ అహంకారపూరితంగా మాట్లాడడం ఎవ్వరూ హర్షించరన్నారు. జెడ్పీలో జరిగిన సంఘటనతో.. యువ నాయకులు హుందాతనంలో నాలుగు మెట్లు పైకెక్కితే... ఎమ్మెల్యే కూన తన అనుచిత ప్రవర్తన నోటి దూల తో.. నాలుగు మెట్లు కిందకు దిగజార్చుకున్నారని వీరు పేర్కొన్నారు. ధర్మాన కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని.. గుడ్డలు చెప్పడం జరుగుతుందని మీరు హెచ్చరించారు. నరసన్నపేటలో పోటీ చేస్తామన్న ఎమ్మెల్యే కూనకు.. స్వాగతిస్తూ.. నీపై కుక్కను నిలబెట్టి గెలిపించుకుంటామని వీరు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎన్ని సినిమా డైలాగులు కొట్టి.. చేతులు ఊపిన మంత్రి పదవి దక్కదని.. అలకల పార్టీ కి



అధ్యక్షుడివైన నీవు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కే సి హెచ్ గుప్తా, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు,జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు దుల్ల రమణ మండల చేనేత విభాగం అధ్యక్షులు మనేం శివ,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు,మాజీ సర్పంచ్ గొల్లంగి అసిరితాత రాష్ట్ర కార్యదర్శిలు కనపల అరవింద్,పంచిరెడ్డి శివ, కోటిపల్లి శ్రీనివాస్,తోట భార్గవ్ , గొల్లంగి రఘు ,తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ జోష్.. 1000 రోజుల పాలనకు ఘన స్వాగతం



భారీ బైక్ ర్యాలీతో హోరెత్తిన నియోజకవర్గం.. హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సందడి

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.కుత్బుల్లాపూర్ 286వ డివిజన్ నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల మీదుగా ఉత్సాహంగా సాగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. 1000 రోజుల ప్రజా పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి జాకీర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు బాలప్ప, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్, పద్మనగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, పేట్ బషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ, మహిళా డివిజన్ అధ్యక్షురాలు సుజాత యాదవ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి. రంగయ్య, మాజీ డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గుమ్మడి మధుసూదన్ రాజు, అశ్విని, పద్మ, రేష్మ, జి. అంజయ్య, డి. ఆనంద్, జి. రమేష్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యామ్నాయ పవర్‌ఫుల్ హెడ్డింగ్: “1000 రోజుల ప్రజా పాలనకు కుత్బుల్లాపూర్‌లో జైకొట్టిన కాంగ్రెస్ శ్రేణులు.. హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ”



# ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు





తెలుగుజ్యోతి మియాపూర్ సెప్టెంబర్ 5:

తెలంగాణ జన సమితి (టీజేఎస్) వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం జన్మదిన వేడుకలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి మియాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. టీజేఎస్ సీబీఎంసీ ఔట్‌సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు బి. అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొని కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మియాపూర్ సర్కిల్ రవాణా విభాగానికి చెందిన డ్రైవర్లు, హెల్పర్లు, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి డి. ఇమామ్ హుస్సేన్‌తో పాటు పలువురు టీజేఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం ప్రజాసేవను కొనియాడుతూ, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# రైతన్న కంట కన్నీరు రేవంత్ పాలనకు నిదర్శనం.



రైతుల భూములపై 22. ఏ నిషేధం ఎత్తివేయాలి.
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే భర్త రఫ్ చేయాలి.
రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు.
పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి.
గుమ్మడిదలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతన్న పోరుబాట.
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు సెప్టెంబర్ 5

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు గుమ్మడిదల న్యూస్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 1000వి రోజుల పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసం కావడంతో పాటు, రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోసాల పైన బి.ఆర్.ఎస్ పార్టీ చేపట్టిన పోరుబాటలో భాగంగా శనివారం గుమ్మడిదలా మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్న పావని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతన్న పోరుబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడంతో పాటు రైతుని రాజు చేస్తానంటూ ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, రైతుబంధు, రైతు బీమా వంటి విప్లవాత్మక పథకాలకు చివరిగీతం పాడడంతో పాటు కనీస మద్దతు ధర అందించక రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.

**కెసిఆర్ ఆయంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి.**


తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, 14 సంవత్సరాలు పోరాడిన కేసీఆర్, రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడంతో పాటు రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందించి ,వ్యవసాయ రంగానికి అండగా నిలిచిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అన్నారు.

**22 ఏ పేరుతో రైతులను వేధించడం సరికాదు.**

ప్రస్తుతం జిన్నారం, గుమ్మడిదల తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూములను 22,ఏ, నిషేధిత జాబితాలో చేర్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆరోపించారు. రైతుల భూములను బ్లాక్ లిస్టులో పెట్టి వారిని మానసికంగా, ఆర్థికంగా వేధించడం తగదన్నారు. రైతుల భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వశీ బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదవి నుంచి తప్పుకోవాలని లేకపోతే ముఖ్యమంత్రి ఆయనను భర్తను చేయాలని డిమాండ్ చేశారు.

**రైతుల భూములను కాపాడేందుకు పోరాటం..**

ప్రభుత్వ భూములు ,అసైన్డ్ భూములు, పరిశ్రమల కోసం కేటాయించిన భూముల విషయంలోనూ అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల భూముల విషయంలో అక్రమాలు, మధ్యవర్తుల జోక్యం ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాల్సిన ప్రభుత్వం, ఉన్న భూములపైనే వివాదాలు సృష్టించడం సరికాదన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ,పేదలు సహా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు.







**రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు..**

రైతులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని బి.ఆర్.ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సపన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు కొలను బాల్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుష్మా గణేష్, జనార్ధన్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**శ్రీకృష్ణుడు,రాధ, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి..**
**సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి.. లక్ష్యంపై దృష్టి పెట్టాలి: ప్రిన్సిపల్ మహేశ్ కుమార్**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 5





కుత్బుల్లాపూర్: భాగ్యలక్ష్మి కాలనీలోని నేతాజీ హైస్కూల్లో కృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని పాఠశాల ప్రిన్సిపల్ మహేశ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క టీచర్‌తో పాటు పాఠశాల సిబ్బందికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహేశ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ద్వారా అనేక సమస్యలు, దుష్ప్రభావాలు ఎదురవుతున్నాయని, విద్యార్థులు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా ఉపయోగించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా చదువుపై, తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని, ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా కృషి చేయాలని మహేశ్ కుమార్ ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ఇంద్రాపార్క్ వద్ద బీజేపీ మహా దీక్షకు కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు**
**రైతుల భూములపై అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం: వడ్డేపల్లి రాజేశ్వరరావు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 05 (తెలుగు జ్యోతి) :

22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతులు, సామాన్య ప్రజలకు చెందిన భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా ఇంద్రాపార్క్‌కు చేరుకుని మహా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతులు, సామాన్యుల భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు, సామాన్యులకు చెందిన భూములు ఉండటంతో వారు ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు హక్కులు ఉన్నప్పటికీ భూములను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు పేర్కొన్నారు. అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి, భూ సంబంధిత సేవలను రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని తొలగించి, పారదర్శకంగా, వేగంగా పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. "రైతులు, సామాన్యుల భూముల



విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు.
ఈ మహా దీక్షలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## ఆదరణ సేవా ఫౌండేషన్‌లో మిన్నంటిన జోయల్ పుట్టినరోజు వేడుకలు....

**వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం...**

మధిర ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;




మధిర పట్టణంలోని సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్‌లో ఉన్న 'ఆదరణ సేవా ఫౌండేషన్' ఆశ్రమంలో శనివారం రోజున ఖమ్మం నివాసి, ఆర్టీఓ కానిస్టేబుల్ శనగల అశోక్ కుమార్ - మంజుల దంపతుల ముద్దుల కుమారుడు జోయల్ పుట్టినరోజు వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా, మానవతా దృక్పథంతో నిర్వహించారు. సమాజంలో ఉన్న నిరుపేదలకు, వృద్ధులకు సేవ చేయడమే నిజమైన పుట్టినరోజు వేడుక అని చాటిచెబుతూ, జోయల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు మరియు మతిస్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేసి, ఆశ్రమవాసులందరికీ కడుపునిండా రుచికరమైన భోజనాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆదరణ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఆశ్రమవాసులకు కడుపునిండా భోజనం ఏర్పాటు చేసిన అశోక్ కుమార్, మంజుల దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "చిన్నారి జోయల్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుని దయతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని" మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ సభ్యులు, మధిర రెస్క్యూ టీం ప్రతినిధులు మరియు ఆశ్రమవాసులు పాల్గొని చిరుతడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆదరణ ఫౌండేషన్ / మధిర రెస్క్యూ టీం సంప్రదించాల్సిన నంబర్: 9963115303 (నిస్సి)

## కలెక్టర్ దివాకర్ చేతుల మీదుగా "ఉత్తమ ఉపాధ్యాయ" పురస్కారం అందుకున్న చావా అరుణ్ కుమార్...



ఖమ్మం సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;

విద్యారంగంలో గత 28 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్న నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ సన్మానం జరిగింది.?జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) సదానందం ముఖ్య అతిథులుగా హాజరై చావా అరుణ్ కుమార్ కు జ్ఞాపిక (మెమెంటో), ప్రతిభా పురస్కారాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, పాఠశాల పురోగతికి మరియు విద్యా ప్రమాణాల పెంపునకు అరుణ్ కుమార్ చేసిన కృషిని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ప్రిన్సిపల్ అరుణ్ కుమార్‌కు పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. నాగులవంచ గ్రామంలో మరియు పరిసర ప్రాంతాలలో ఆయన సేవలను పలువురు కొనియాడారు.?ఈ వేడుకలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) సలాది రామారావు, వైరా డివిజన్ అధ్యక్షుడు బోడేపూడి కిరణ్ లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొని అరుణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...




**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించిన పాఠశాల డైరెక్టర్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి...**

చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;

స్థానిక శ్రీ గ్లోబల్ హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన విశిష్ట సేవలను, విద్యా వికాసానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.

**డైరెక్టర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.....**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పుస్తకాలలోని పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం వంటి ఉత్తమ సద్గుణాలను పెంపొందిస్తారని తెలిపారు.సమాజానికి ఆదర్శవంతమైన మంచి పౌరులను అందించేది గురువులేనని, వారి మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితానికి సరైన దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక, ప్రత్యేక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించుకున్నారు.ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్య సభ్యులు ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వాహిని, పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావుతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనకల్‌లో ఘనంగా మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ జన్మదిన వేడుకలు...



**శాంతి నిలయంలో చిన్నారుల మధ్య కేక్ కటింగ్.. పండ్లు, బిస్కెట్ల పంపిణీ...**

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ మండల కేంద్రంలో ప్రజా సేవకుడు, మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండా జన్మదిన వేడుకలను శనివారం శాంతి నిలయంలో స్థానిక నాయకులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆర్భాటాలకు దూరంగా, మానవత్వాన్ని చాటుకునేలా ఈ వేడుకలను జరుపుకోవడం విశేషం.?ఈ సందర్భంగా శాంతి నిలయంలోని చిన్నారులతో కలిసి బానోత్ కొండా కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పదవులు సేవకే వేదిక గుండపనేని సుధాకర్ రావు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. బానోత్ కొండా రాజకీయ పదవులను కేవలం ప్రజా సేవకే ఒక వేదికగా భావించే వ్యక్తి అని కొనియాడారు.తన వద్దకు వచ్చిన పేదలు, నిరుపేదలు, పిల్లలకు తనకు సాధ్యమైనంత మేరకు కొండా ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని అన్నారు.జన్మదినాన్ని ఆర్భాటంగా కాకుండా, శాంతి నిలయంలోని చిన్నారుల మధ్య జరుపుకోవడం ఆయనలోని మానవత్వానికి నిదర్శనమని, ఇది ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. "పదవి ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవ చేయాలనే తపన, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే గుణమే బానోత్ కొండా ప్రత్యేకత" అని సుధాకర్ రావు స్పష్టం చేశారు.ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ సేవా కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, తెల్లూరి రమేష్, చిట్టూరి ప్రసాద్, షేక్ మీరా సాహెబ్, మరిధు శేషు, జరుపుల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ మల్లెల వేలాద్రి, గంగుల పుల్లయ్య, సాయి ఆదిత్య, సిద్దు, భూక్యా శీను, రాజగోపాల శ్రీను తదితరులు పాల్గొని బానోత్ కొండాకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సెప్టెంబర్ 9వ తేదీ లోపు ఇరాన్‌పై దాడి

**న్యూఢిల్లీ :** ఇరాన్‌పై పునఃప్రారంభించిన సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. అయితే, అవసరమైతే అమెరికా మళ్లీ దాడి చేయవచ్చని ఆయన హెచ్చరిక కూడా జారీ చేశారు. ఈ రెండు అంశాలు ఒక అతిపెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి:ఇరాన్ జాతకం, వార్షిక అంచనాలు, రాబోయే ఆరు రోజుల పంచాంగాన్ని పరిశీలిస్తే, ప్రమాదం ఇంకా తొలగిపోలేదు. సెప్టెంబర్ 6, 8 తేదీలు ముఖ్యంగా ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అయితే, దీనిని దాడి కచ్చితంగా జరుగుతుందని చెప్పే అంచనాగా పరిగణించలేము. ఈ తేదీలలో జరిగే ఏ సైనిక చర్య అయినా, ప్రతీకార దాడి అయినా, నౌకకు సంబంధించిన సంఘటన అయినా, లేదా సాంకేతిక వైఫల్యం అయినా ఉద్రిక్తతలను పెంచవచ్చు.ఇరాన్‌పై అమెరికా చేపట్టిన కొత్త సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని సెప్టెంబర్ 2న ట్రంప్ అన్నారు. హోర్ముజ్ సమీపంలో అమెరికా సైన్యం ఇరాన్ రాడార్, క్షిపణి వ్యవస్థలు, సముద్ర మైన్లు అమర్చే పరికరాలను ధ్వంసం చేసిందని ఆయన పేర్కొన్నారు.అమెరికా ఎప్పుడైనా మరో దాడిని ప్రారంభించవచ్చని ట్రంప్ కూడా పేర్కొన్నారు. దీని అర్థం, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. మరో దాడి జరుగుతుందా లేదా అనేది ఇరాన్ ప్రతిస్పందన ,హోర్ముజ్‌లోని పరిస్థితిపై ఆధారపడి ఉంటుందిఅమెరికా జరిపిన తాజా దాడులతో ఇరాన్ జోర్డాన్, బహ్రెయిన్, కువైట్, ఇరాక్‌లలోని అమెరికా స్థావరాలు, ప్రయోజనాల వైపు క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. ఈ దాడులలో పలువురిని గగనతలంలోనే అడ్డుకున్నట్లు ఆ దేశం ప్రకటించింది.

# కవిత హరినందని కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసిన లైన్ డాక్టర్ ఆకుల రమేష్.

**సామాజిక కార్యకర్తగా సేవలందించిన కవిత హరి నందని.**

**తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి.**

హైదరాబాద్ అమీర్ పేట్ కు చెందిన కవిత హరి నందని, సామాజిక కార్యకర్తగా గత 20 సంవత్సరాలు గా రెండు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్తగా, సోషల్ వర్కర్ గా, మహిళల సంరక్షణ కోసం, మహిళా హక్కుల కోసం, అనాధ పిల్లల కోసం, వృద్ధుల కోసం, మహిళా చైతన్యం కోసం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీరి సేవలను గుర్తించిన స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గు కుంటలో తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో హైదరాబాద్ లో వీరికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చైర్మన్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో సంస్థ చైర్మన్, మరియు కార్యదర్శి శెట్టి రవీందర్, డాక్టర్ గూడూరి చిన్నారెడ్డి, లైన్ డాక్టర్ డీ ప్రేమానందం, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్ జి ఓ టీం సభ్యులు, కవిత హరి నందని గత రెండు దశాబ్దాలుగా చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. కవిత హరి నందని వారు, ఓల్డ్ ఏజ్ వారికి దుస్తులు పంపిణీ చేయడం, అనాధ పిల్లలకు చదువు నేర్పించడానికి కృషి చేయడం, మహిళల చైతన్యానికి పాటుపడడం, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను వారు తీసుకునే విధంగా వారికి సహాయ పడడం. వారు తీసుకోవడానికి చైతన్య పరిచి సంక్షేమ పథకాలను ఇప్పించ డంలో సేవలు అందించారు. వారికి సలహాలు సూచనలు ఇచ్చి సహాయపడడం, ఈ విధంగా కవిత హరి నందని చేసిన సేవలను స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ రీసెర్చ్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ కి , వారి టీం సభ్యులకు కవిత హరి నందని తెలియజ ేయడంతో, వారు గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించి ప్రధానం చేశారు. లయన్ డాక్టర్, కవిత హరి నందని మాట్లాడుతూ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్, స్ఫూర్తి రిసర్చ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ కి మరియు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి కి మరియు టీం డైరెక్టర్స్ కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినందుకు వారు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నాకు







బాధ్యత పెరిగింది, కాబట్టి మునుముందు సోషల్ వర్కర్ గా సామాజిక సేవకురాలిగా సేవలు అందిస్తానని తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

**తెలుగుజ్యోతి మాదాపూర్ సెప్టెంబర్ 5:**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో శ్రీ సాయి హిల్స్ కాలనీలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి గౌరవ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఆలయానికి విచ్చేసిన గాంధీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారిని






దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీవాసులంతా ఐకమత్యంతో ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, చౌదరి, అనిల్ తదితరులతో పాటు శ్రీ సాయి హిల్స్ కాలనీ వాసులు, భక్తులు, ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగోనిగూడ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి, శీతలా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో హాజరైన కేశంపేట్ మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్

**పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్**

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 5 తెలుగు జ్యోతి**

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని కేశంపేట్ మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామ పరిధిలోని జంగోనిగూడలో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి, శీతలా బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠతో పాటు మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి వై. రవీందర్ యాదవ్ హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా వేడుకలు ఈ సందర్భంగా కేశంపేట్ మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మికతను పెంపొందించేలా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల వెంకటరెడ్డి, చేగూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచులు మంజుల యాదగిరి, జెట్ట కుమార్, మాజీ సర్పంచ్ శ్రవణ్ పట్వారీ, నాయకులు కుమార్ గౌడ్, శ్రీశైలం, మల్లేష్ యాదవ్, శ్రీను, రజినీకాంత్, చందు, శ్రీనివాస్, శ్రీకాంత్, పాపయ్య యాదవ్, రవి నాయక్, ఈశ్వర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి గురుప్రసాద్....

**చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;**



చింతకాని మండలం కొదుమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కోదండపాణి కుమార్తె అహల్య, సురేష్‌ల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ మంగళకరమైన కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు, గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివాహ వేడుకకు విచ్చేసిన గురుప్రసాద్ నూతన వధూవరులైన అహల్య-సురేష్‌లను నేరుగా కలిసి, దుశ్శాలువాలు మరియు పూలమాలలతో సత్కరించి వేద ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఒక్కటైన ఈ జంట నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో, సకల సుఖసంతోషాలతో ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కోదండపాణి కుటుంబ సభ్యులకు తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యంలో గురుప్రసాద్‌తో పాటు పలువురు ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు విశేష సంఖ్యలో పాల్గొని వధూవరులను దీవించారు. పాల్గొన్న ప్రముఖులుశివ కుమార్ (నాయకులు),దేవిశెట్టి కృష్ణ (నాయకులు),జగదీష్ కుమార్(నాయకులు), వెంకటేశ్వర్లు (నాయకులు),గడల వెంకటరామారావు (నాయకులు),ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు, ఉద్యోగ మిత్రులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## జంగోనిగూడలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 5 తెలుగు జ్యోతి:**

నందిగామ మండల పరిధిలోని జంగోనిగూడ గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, నాయకులు శివశంకర్ గౌడ్, దేపల్లి కుమార్ గౌడ్, జంగ నర్సింహులు, సర్పంచులు గబ్బు చౌహాన్, సాలయ్య, అశోక్, గ్రామస్తులు జంగ మల్లేష్, జంగ శ్రీనివాస్, జంగ చందు, జగన్, అంజి యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ మాజీ సర్పంచ్ గోవు అంజమ్మ సేవలు మరువలేనివి షాద్ నగర్

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్**

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (తెలుగు జ్యోతి):**

రంగాపూర్ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేసి గ్రామ ప్రజలకు సేవలందించిన గోవు అంజమ్మ సేవలు మరువలేనివని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోవు అంజమ్మ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్ ఆమె స్వగ్రామమైన చలివేంద్రగూడలోని నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవు అంజమ్మ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజా సేవలో ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. గోవు అంజమ్మ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్, తిరుపతిరెడ్డి, సాకల్‌దానిగుట్ట తండా సర్పంచ్ గాబ్రు చౌహాన్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, రవీందర్, మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, రంగాపూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ భారీ నిరసన





**మియాపూర్ జేపీఎన్ నగర్‌లో భారీ ధర్నా, బాకీ కార్డుల పంపిణీ**
**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్**
**ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని వెల్లడి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5 (తెలుగుజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ జేపీఎన్ నగర్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాకీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు సూచనలతో గోపరాజు శ్రీనివాస్‌రావు, రోజా, బీఎస్ఎన్ కిరణ్, శివరాజ్ ముదిరాజ్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మాధవరం కృష్ణారావు హాజరై మాట్లాడారు.కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ రంగా రావు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ నిరసనకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజలకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.



# అనుమతులు లేవు.... డాబా ఇళ్ల నిర్మాణాలు ఎలా....?

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవు తున్నయిసంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో చిన్నపాటి రేకుల షడ్ వేసిన తొలగించే మన అధికారులు. ప్రభుత్వం భూములో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కబ్జా చేసి. దర్జాగా దాబా ఇల్లు నిర్మించుకున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి అక్రమార్కులతో కుమ్మక్కై వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని కృష్ణాపురం రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 118లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ భూమిపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి. సుమారు 5.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి మూతపడిన సహకార చక్కెర కర్మాగారానికి చెందినదిగా రెవెన్యూ, పురపాలక అధికారులు గుర్తించినట్లు సమాచారం.గతంలో షుగర్ ఫ్యాక్టరీ కార్యకలాపాల సమయంలో వ్యర్థ నీరు ఈ ప్రాంతంలోకి చేరడంతో ఈ స్థలాన్ని స్థానికంగా మురుగు చెరువుగా పిలిచేవారని స్థానికులు చెబుతున్నారు. సుమారు 22 ఏళ్ల క్రితం షుగర్ ఫ్యాక్టరీ మూతపడిన అనంతరం ఈ ప్రాంతంలో మురుగునీటి సమస్య లేకపోవడంతో ఖాళీగా ఉన్న భూమిపై కొందరి కన్ను పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.పక్క సర్వే నంబర్ల పేరుతో స్థలాల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా




స్థానికంగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భూములు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొన్ని నిర్మాణాలు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు సంబంధించి వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు పట్టణంలో బహిరంగంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు ఆమరణ దీక్షలకైనా సిద్ధం -- టీడబ్ల్యూజేఎఫ్...

**ఖమ్మంలో ముగిసిన సుదీర్ఘ పాదయాత్ర**
**ఎస్ఆర్ గార్డెన్‌లో ముగింపు సభ...**
**ప్రాణం పెట్టి సాగించిన యాత్రకు సర్వత్రా సంఘీభావం...**
**మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్న కాంగ్రెస్ నేతలు; అండగా ఉంటామన్న వామపక్షాలు..**

**ఖమ్మం సెప్టెంబర్ 05 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనలో పాదయాత్ర అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, స్థలాలు సాధించే వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) స్పష్టం చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నెల 22వ తేదీ నుంచి ప్రారంభమైన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో ముగిసింది. అనంతరం ఎస్ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో నిర్వహించిన ముగింపు సభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టులు కూరాకుల గోపి, సత్యానందం చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**జర్నలిస్టుల గొంతు నొక్కే యత్నం సరికాదు...**

జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇండ్ల స్థలాల పోరాటాన్ని అడ్డుకునేలా కొందరు జర్నలిస్టులే వ్యవహరించడం శోచనీయమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగె రఘు, బి. రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు.పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఇతర యూనియన్ల ప్రతినిధులను అడ్డుకోవడం సహేతుకం కాదన్నారు. "పాదయాత్ర అంటే కేవలం పాదాలతో నడిచేది కాదు... ప్రాణం పెట్టి చేసే యాత్ర" అని పేర్కొంటూ, అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ స్థలాలు వచ్చే వరకు ఆమరణ నిరాహార దీక్షలకైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు.




**మంత్రుల దృష్టికి తీసుకెళ్తాం:కాంగ్రెస్ నేతలు...**

జర్నలిస్టుల స్థలాల సమస్యను రాష్ట్ర మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉందన్నారు.

**హక్కుల సాధనకు ఎర్రజెండాలు అండగా ఉంటాయి: వామపక్షాలు**

జర్నలిస్టుల పోరాటానికి పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని వామపక్ష, ప్రజాసంఘాల నేతలు (సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ నేత ఎర్ర బాబు, సీపై పుల్లయ్య, మధు తదితరులు) ప్రకటించారు. ప్రభుత్వాలు చట్టబద్ధంగా స్పందించకపోతే ఎర్రజెండాలు పాతైనా జర్నలిస్టులకు స్థలాలు ఇప్పిస్తామని స్పష్టం చేశారు.

**అడుగడుగునా ఘన స్వాగతం..**

అర్బన్ తహశీల్దార్ కార్యాలయం నుంచి కాల్వొడ్డు, మయూరి సెంటర్, వైరా రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా




రఘునాథపాలెం తహశీల్దారు కార్యాలయం వరకు సాగిన ఈ పాదయాత్రకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, టీఆర్ఎస్, బీఎస్ఎఫ్ఐ నేతలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఖమ్మం అర్బన్, రూరల్, రఘునాథపాలెం తహశీల్దారులకు వినతిపత్రాలు సమర్పించగా, వారు సానుకూలంగా స్పందించారు.?ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు దువ్వా సాగర్, తేనె వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, పారుపల్లి కృష్ణారావు, నలుబోల మధుశ్రీ, సీహెచ్ బాలకృష్ణతో పాటు 200 మందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 1000. రోజుల విఫల పాలనను నిరసిస్తూ భారీ ర్యాలీ.

**సంగారెడ్డి పట్టణంలో నిరసన తెలియజేస్తూ**
**విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు భారీ ర్యాలీ.**

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 5 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000బి రోజుల పాలన విఫలం అయిన సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో, నిరుద్యోగులతో, యువకులతో సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
సంగారెడ్డి ప్రభుత్వ( ఐ టి ఐ) నుంచి ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సంగారెడ్డి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు.

**కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిందన్నారు.**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఉచిత హామీలను ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను, యువకులను, నిరుద్యోగులను నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేక మడమతిప్పారన్నారు. మీరు ప్రభుత్వంలో ఉండే నైతిక హక్కు కోల్పోయారు కాబట్టి నైతిక బాధ్యత వహించి వెంటనే ప్రభుత్వం నుంచి దిగి పోవాలన్నారు. మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన మీరు పరిపాలన వ్యవస్థలో పూర్తిగా విఫలమయ్యారు అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వటంలో విఫలమయ్యారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో విఫలమయ్యారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారు అని చింతా ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్, చంద్ర గౌడ్ సంగారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఏ అకీమ్ రాష్ట్ర నాయకులు, కాసాల బుచ్చి రెడ్డి సిడిసి మాజీ చైర్మన్,పి నరహరెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్, ఎస్ విజేందర్ రెడ్డి మాజీ సి డి సి చైర్మన్, డీ ,ప్రేమానందం రాష్ట్ర నాయకులు, చింతా సాయినాథ్ రాష్ట్ర యువనాయకులు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం విటల్, పి గోవర్ధన్ రెడ్డి కొండాపూర్ మండల కార్యదర్శి, సంగారెడ్డి మండల అధ్యక్షులు చక్రపాణి, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కౌన్సిలర్ జలంధర్ రావు, విష్ణు మాజీ సర్పంచ్, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జంగోనిగూడలో మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ఆలయ అభివృద్ధికి రూ.51 వేల విరాళం అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,**
**ప్రత్యేక పూజలు చేసిన శ్రీ శ్రీ శ్రీ గిరీష్ న్ నాయర్ గురుస్వామి**

**కొత్తూర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):**

మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం జంగోనిగూడలో శనివారం మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామాల్లో మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, బొడ్రాయి వంటి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఎంతో కీలకమన్నారు.అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ గిరీష్ న్ నాయర్ గురుస్వామి అంతిరెడ్డిగూడ సర్పంచ్, మంజుల యాదగిరి, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, నందిగామ మండల్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచులు వంకాయల రామ్ రెడ్డి, సుధాకర్ గౌడ్, జేకే నరసింహ, ఉపసర్పంచ్ మల్లేష్, నాయకులు జంగ నరసింహ, జిల్లెల జనార్దన్ రెడ్డి, జిల్లెల బాల్ రెడ్డి, జంగిలి కుమార్, శ్రీకాంత్ గౌడ్, కర్ణప్ప, తుమ్మల నర్సిములు, శివచారి, చందు, సంగయ్య గౌడ్, తుప్పుడు క్రిష్ణతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223